

# అధఃపతనం

సులోచన

నాగభూషణం మూడుదూలాలఇల్లు అమ్మాడు. నాలుగువేలకి. ఈ యిల్లు అమ్మి ఫలానాచోట వుండామని నిర్ణయించుకొని అమ్మలేదు. డబ్బు లేక జీవించటం భారమై అమ్మాడు. రెండువేలకి అప్పులుంటే తీర్చాడు. నాగభూషణానికి ఇద్దరు మగపిల్లలూ, ఒక్క ఆడపిల్లా, పదకొండు యేళ్ళది. మగపిల్లల్లో పెద్దవాడికి తొమ్మిదేళ్లూ, రెండోవాడికి ఏడేళ్లూ.

అసలు నాగభూషణానికి పంచుకొన్నప్పుడు, తొమ్మిదెకరాలు. ఇప్పుడు సెంటు పొలంలేదు. ఎలా కరిగిపోయింది, ఈ పన్నెండు సంవత్సరాల్లో. ఈ విషయం చాలామందికి ఆశ్చర్యంగా వుంటుంది. నాగభూషణం తమ్ముడు ఆ తొమ్మిదెకరాలకి, ఈ పన్నెండుసంవత్సరాల్లో ఇంకొ ఆరుఎకరాలు కలిపి మొత్తం పదిహేను ఎకరాలు చేసుకొని, అంతటితో తృప్తిపడక ఇంకొ సంపాదించాలని ఉబలాటపడుతున్నాడు. నాగభూషణం ఆస్తిమీద ఎవరూ దావా తీసుకురాలేదు, యింటిమీద నలుగురుపడి తినలేదు. మరి ఎలా అయిపోయింది? ఇందుకు నాగభూషణం చెప్పే కారణాలు ఏమీ వుండవు, 'ఇంత ఆస్తంతా ఎవరో దోచుకళ్ళారు. నీచులు' అని ఎవ్వర్నీ తిట్టడు.

నాగభూషణం మొదట్నుంచీ గొప్పగా బ్రతికినవాడు. అతనికి ఊహ వొచ్చినప్పట్నుంచీ, వాళ్ళ మామయ్యగారింట్లో వున్నాడు. వాళ్ళ మామయ్య పెద్ద ఆఫీసరు. రెండొందలు జీతం. అక్కడ చదువుకునే నెపంమీద వాళ్ళపిల్లల్తో కలిసిమెలిసివుండటానికిగాను అక్కడే వున్నాడు. హైస్కూలు చదువు మొదలెట్టినదగ్గర్నుంచీ-నాగభూషణం చెడ్డ అలవాట్లకి అలవడ్డాడని చెప్పొచ్చు. అదే ఆరంభం! అంతకుముందు నాగభూషణం తండ్రితో 'మీ వాడ్ని మావూరు పంపించు, అక్కడే చదువుకొంటాడు. చాలా మంచివాడు. నిదానస్తుడు. వాడ్ని చూసన్నా మా వాళ్ళు మంచిని నేర్చుకుంటారు, ఒట్టి అల్లరి అకతాయిలుగా తయారవుతున్నారు. మా వాళ్ళతోపాటు మీ వాడికి చదువు చెప్పిస్తాను' అని అనగలిగాడు.

వాళ్ళ పిల్లల్ని బాగుచేయబోయి, వాళ్ళపిల్లల వల్లనే చెడిపోయాడు నాగభూషణం. ఆ బస్తీ రాకముందు నాగభూషణానికి ప్రపంచజ్ఞానమే తెలిసేది కాదు. ఆ పల్లెటూర్లోనే బడినుం రాగానే పలకా పుస్తకాలు విసిరి యేళ్ళో మీదో వేసేసి రెండుముద్దలు తిని, చెట్లమ్మట ఆటలకి వెళ్లేవాడు. కాలవలో ఈ వాడు, మునిగేవాడు. మునిగి యిసుక తీసు వొచ్చేవాడు. ఇప్పుడు ఆ బస్తీకి వొచ్చిం వాటి పీటి అలవాట్లను దూరమయ్యాయి. వా పిల్లల్తోటి రోజూ బళ్లోకి వెళ్ళటమూ, ప్రొ ద్దున్నే కాఫీలు త్రాగటమూ, మళ్ళా మధ్యాహ్న ఫలహారం, కాఫీలు త్రాగటం-సినిమాలు, నా కాలు, డ్యాన్సులు, షికార్లు. కార్లమీద గటం—ఇవన్నీ, వీటికి అలవాటుపడడం దుర్భరంగా తోచినా రానురాను క్రమేపీ, గొట్టటం, గొట్టికాయలాడటం, బెల్లంకో టం, ఈతచెట్లు. చింతచెట్లు ఎక్కటం, బ పోకపోవటం-కేవలం అనాగరికమనీ, మనీ తెలిసివొచ్చి, సిగ్గుపడటం మొదలెట్టాడు

వాళ్ళ మావయ్యగారి పెద్దకొడుకుతోపాటు హైస్కూల్లో సెకండుఫారంలో చేరాడు, నాగభూషణం-క్రమంగా స్కూల్లో పదిమంది స్నేహం ఏర్పడింది. వాళ్లెవరూ నాగభూషణాన్ని నాగభూషణం మామ పెద్దకొడుకునీ, బాగుచేయటానికి స్నేహం చేయలేదు. వీళ్ళిద్దరూ డబ్బు తేవటం, దొంగతనంగా స్కూలు వొదిలిపెట్టి- మ్యాటినీ సినిమాలకి, పేకాటకూ వెళ్ళటం సాగించారు.

* * *

స్కూలుఫైనలు తప్పి తనయింటికి వొచ్చాడు నాగభూషణం. అప్పటికే నాగభూషణం చెడ్డ అలవాట్లకి అలవాటు పడ్డాడు, సిగిరెట్లు, బీడీలు, భోగంవాళ్లగొందులు చుట్టూ తిరగటం. ఈ లక్షణాలన్నీ వుండబట్టే కొడుకు స్కూలుఫైనలు తప్పాడని నాగభూషణం తండ్రికి తెలిసి-చదువు మానిపించాడు.

'బస్తీకి పంపి నిన్ను నేను స్వదాగా చెడగొట్టాను, నా మాట వినకుండా చేసుకొన్నాను. ఇంక దేనికి చదువుమానెయ్యి. ఉన్న పొలం చూసుకో' అన్నాడు.

కాని నాగభూషణం చదువైతే మానేశాడు గాని, పొలం జోక్యం పట్టించుకోలేదు. పొలం పోనని భీష్మించుకూర్చున్నాడు.

'చదువూ చదవకా, పొలమూ పోక ఏం చేద్దామని, అడ్డగాడిదలాగా తిరుగుదామా అని.' అని తండ్రి తిట్టాడు. తరువాత, కొస్త పొలం ఎక్కువ ఇస్తామని పిల్ని సంబంధంవారు వొచ్చారు. నాగభూషణం తండ్రి ఒకటి ఆలోచించి పెళ్లిచేస్తే పెళ్లాం వల్లనైనా బాగుపడుతాడేమోనని అది కొస్తా అయిందనిపించాడు. అయితే అందువల్ల నాగభూషణం తండ్రిమాట వినలేదు. తండ్రి తొక్కమన్న త్రోవ త్రొక్కలేదు. పొలం పొమ్మంటే పోలేదు. బర్రెకి కుడిత పెట్టమంటే, జీతగాణ్ని ఎందుకు పెట్టుకోలేదని ఎదురుప్రశ్న వేశాడు. వూళ్లోవాళ్లు కొబ్బరి తోటలో కొబ్బరికాయలు కోసుకెళుతూంటే కావలివాణ్ని పెట్టుకోమన్నాడు. తనకీ ఇంటి సంబంధం ఏమాత్రం లేనట్టు,— ఆ వున్న సంబంధాన్ని త్రెంచేసుకున్నట్టు, అతను చేయబోయే ప్రతి పనిలోనూ కనబడటంచాత కేవలం పూటకూళ్ళయింటిలాగ వేళకు యింటికి రావటం ఇంత తినటం ఎక్కడికో పోవటం,- నాగభూషణం తండ్రికి తల తీసేసినట్లుంది.

నాగభూషణం పెళ్లయిన సంవత్సరంన్నర కల్లా తండ్రి చచ్చిపోయాడు; అనాటినుంచీ వున్న ఉబ్బసరోగం ఎక్కువ కావటం మూలాన. ఇక పెత్తనం నాగభూషణానిది. చేతినిండా డబ్బు ఒక రేడియో కొన్నాడు, గ్రామఫోనూ, నలభై ప్లేటులూ కొన్నాడు. తమ్ముడు రామచంద్రానికి నచ్చలేదు, ఇల్లును గుల్ల చేస్తున్నాడు. నాగభూషణం. లేకపోతే అన్నివందల రూపాయలపెట్టి అవన్నీ దేనికి మనం లక్షాధికారులమా ఏమిటి ? అని అనుకున్నాడు. కాని నాగభూషణానితో ఈ అభిప్రాయం వెలిబుచ్చలేదు.

రోజూ రెండుపూటలు కాఫీలూ, ఫలహారాలు తప్పనిసరిగా వుండవలసిందే, ఇల్లునంతా క్రొత్తఫేషన్‌లోనికి మార్చాడు. ఫేముకుర్చీలూ, అద్దం బీరువాలూ, డ్రాయిర్లూ కొన్నాడు. ఇవి కూడా రామచంద్రానికి నచ్చలేదు. అన్నయ్యాని ఏమీ అనలేక దిగమింగుకొని వూరుకున్నాడు.

ఎవరో నాగభూషణం ఇల్లు క్రొత్తఫ్యాషనులో లేదని, పొలం అమ్మి పదిహేనువేలుపెట్టి డాబా, వేయించదలచుకున్నాడనీ, దానితోపాటు ఒక కారు ఏడెనిమిదివేలల్లో వొచ్చేట్టు కొనదలచుకున్నాడనీ రామచంద్రంతోటి రెండు మూడుసార్లు చెప్పారు. రామచంద్రం మండిపడ్డాడు. ఒకరోజు నాగభూషణానితో అన్నాడు

'నువ్వు కుటుంబాన్ని బాగుచేయదలుచుకోలేనట్టుంది! లేకపోతే ఇవన్నీ దేనికి మన హోదాకి సాంప్రదాయానికి ఇవన్నీ తగునా ? నేనుగూడా ఇలా ఖర్చుపెట్టితే ఇంకీ కుటుంబం నాశనంకాక

పూరుకుంటుందా? ఇల్లు పడగొట్టి క్రొత్తయిల్లు వేయించదలుచుకున్నావటగా? ఇంకా పైగా? ఇతేకున్నా బాగుపడే లక్షణాలేనా?"

నాగభూషణం మాట్లాడలేదు. సగభాగం పంచి యిచ్చాడు. తండ్రి నిలవబెట్టిన ఆరువేలల్లో నాగభూషణం ఆధ్వర్యాన మూడువేలు హరించిపోగా మిగిలిన మూడువేలు చేరిపెయ్యన్నరాకాడికి పంచుకున్నారు. ఇల్లులో దొడ్డిలో, పొలంలో మెట్టలో సరిగ్గానే పంచుకున్నారు. ఇంకా అప్పటికి రామచంద్రానికి పెళ్ళి కాలేదు. అందుకని పెళ్ళిఖర్చులకుగాను రెండువేలు వేరే వేశారు. నాగభూషణం పెళ్ళికి కూడా అంతేకర్చుపెట్టింది.

ఇప్పుడు నాగభూషణానికి కుటుంబంమీద పూర్తిహక్కులున్నవి. కుటుంబానికి అతనే యజమాని. పూర్తిస్వేచ్ఛ. అతను చేసేపనికి అడ్డువొచ్చేవాళ్లెవరూ లేరు. విమర్శించేవాళ్లెవరూ లేరు ఒకళ్ళకు దడిచి, ఒకళ్ళు ఈ పనికి మెచ్చరు, అని అనుకొని స్వేచ్ఛని కోల్పోవలసిన అవసరంలేదు.

నాగభూషణం దారి వేరు. అతని తమ్ముడు రామచంద్రం దారివేరు. ఎన్నడైనా ఒక కానీ రాబట్టమే కాని ఖర్చుచేసి ఎరుగని మనస్తత్వం రామచంద్రానిది. జేబులో డబ్బులుంటే అవి ఏవిధంగానో విధంగా అయిపోయిందాకా నిద్రపట్టని మనస్తత్వం నాగభూషణంలో ఎక్కడ వొచ్చిందంటే, బస్తీలో చదువటంవల్ల అక్కడ పోయిన అడ్డమయిన పోకళ్ళవల్ల సంప్రాప్తమైందని నాగభూషణం తండ్రి నమ్మాడు. స్వంత వూళ్ళో వుంటే అటువంటిబుద్ధి అబ్బదనికూడా అతని నమ్మకమై వుంటుంది. ఎందుకంటే రామచంద్రం విషయంలో అలాగేఅయింది,

బస్తీ జీవితానికి అలవడ్డ నాగభూషణం ఆ బస్తీ నాగరికతవల్ల ఒక విధాన చెడలేదు- పొలం వెళ్ళి పనిచేయకపోతే మాట పనిచేయించటం కూడా చాతకానిస్థితి ఎప్పుడైతే నాగభూషణంలో ఏర్పడిందో అప్పుడే అతని భవిష్యత్తును నిర్ణయించిన పెద్దలు ఆ వూళ్ళో చాలామంది వున్నారు- వాళ్ళకి తెలుసు అతని క్షేమాన్ని కోరి అతని భవిష్యత్తుని నిర్ణయించలేదని. కాని ఇంకోటేమిటంటే; నిర్ణయించనైతే నిర్ణయించారుకాని ఆ నిర్ణయప్రకారం జరుగునైతేనేం భగవంతుని కార్యదృష్టులవల్లనైతేనేం- నాగభూషణం కుటుంబం నాశనమవుతుందని వాళ్ళు నమ్మలేదు- కాని అలాగే జరిగింది- గాబట్టి ఆశ్చర్యపడలేదు, నవ్వుకొన్నారు- ఇకిలించారు-

సంపాదన లేనివాడికి సంపాదించడం చాతకానివాడికి డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో, ఏ పరిమితంలో వాడాలో తెలీదు- ఆ తెలీకపోవడం ఆనేది ఆస్తి హరించిపోయిందాకా తెలీదు, అంతా ఎందుకు నాగభూషణం విషయంలో అలాగే అయింది. మొదట్లో తను ఎక్కువ ఖర్చు పెట్టటంలేదు, ఇంకా డబ్బుకుదడచి నాగరికతను దెబ్బతెంచుకుంటున్నాడు, తను అని అనుకున్నాడు-ఖర్చు చేసుకున్నాడు-రెండుపూటలూ కాఫీలు ఫలహారాలు వూళ్ళోకి వచ్చిన నాటకానికల్లా వెళ్ళారు, ఇంటిల్లిపాదీ రిజర్వుడు క్లాసుకు వెళ్లేవారు. రైల్లో ప్రయాణం చేసేప్పుడు సెకండు క్లాసు తప్ప ప్రయాణం చేసేవాళ్ళుకాదు. నెలకి ఇరవైరోజులు నాభూషణం వూరికి దగ్గిరిగావున్న బస్తీలో వుంటేవాడు- క్లబ్బులో మెంబరు. చీట్ల పేక. ఇంకా నాగభూషణం బాగుపడేదెక్కడ? అపైన ఒక ముండకూడా వున్నదని వినికిడి- నిజం ఎంతవరకోగాని ఇంటిదగ్గర భార్యకు చెప్పేదు తను బస్తీలో చేసేపనులు- ఇంటికొచ్చేప్పుడు కాయలూ పూలు దిట్టంగా తెచ్చేవాడు- పిల్లలకి బొమ్మలూ, చిరితిండీ తెచ్చిపడేస్తుండేవాడు పిప్పరమెంట్లు, చాకిలేట్లు ఇందువల్ల నాగభూషణం చెడిపోయాడు, ఆస్తి కరిగిపోతున్నది, అని నమ్మకంటే- వెనక్కుతిరిగి చూసుకోవాలే కాని చూసుకొన్ననాడు నాగభూషణం తప్పకుండా బాగుపడుతాడు అని నమ్మి అతనిక్షేమాన్ని మరచిన బంధువులు చాలామంది వున్నారు.

మొట్టమొదటే డబ్బు తక్కువై, విలాసాలకు పంట అయిపోయి- ఎకరంన్నర పొలం అమ్మితే అతని చుట్టాలే తీసుకున్నారు - మరీ ఘోరమేమిటంటే ఆ తీసుకోవడం ఎప్పుడు అమ్మకొడా అని కాచుకొడ నక్కలకిమల్లే కాచుకుని బేరం పెట్టగానే కనుక్కున తీసుకున్నారు. అంతకుపైన మవ్వ పొలం అమ్మే అవసరం ఎందుకు కలిగింది. పంటడబ్బు అప్పుడే అయిపోయిందా? ఇలాగని ఖర్చుపెడుతూంటే సంసారం బాగుపడుతుందా?' అని అనలేదు. అలాగని అసలని కాదుగాని నాగభూషణం పెట్టే ఖర్చుని ప్రోత్సహించారు కాని, అరికట్టటానికి ఎప్పుడూ కించిత్తు ప్రయత్నం చేయలేదు. బంధువులు కాని, అతని క్షేమంకోరేవాళ్లు కాని.

ఇంకో తమాషా ఏమిటంటే అతన్నిగురించి కాని, అతను పెట్టే విపరీతమైన ఖర్చునుగురించి కాని అతని భార్య ఎన్నడూ పట్టించుకొన్నట్టు కనబడదు. 'మీరు విపరీతమైనఖర్చు పెడుతున్నారు-ఇదంతా మన తాహతుకి. సంసారాన్ని, స్థితిని గమనించేచేస్తున్నారా?' అని ఏరోజూ అనలేదు భార్య. సంసారాన్ని పొదుపుగా నడపనియలేదు.

* * *

ఇప్పుడు నాగభూషణానికి ఆస్తి ఏమీ లేదు. ఒకయిల్లువున్నది పాడుపడ్డది. అదికాస్తా అమ్మేడు నాలుగు వేలకి. రెండువేలు అప్పులుంటే తీర్చాడు. మిగిలిన రెండువేలతో, కాస్తంత కాళీస్థలంలో ఒక తాటాకులగుడిసె వేసాడు. దాంట్లో కాపురం పెట్టాడు. దాంట్లో కాపురం వుండాలంటే నాగభూషణానికి తలతీసేటంతపని వుతున్నది. అందులో తను ఒకప్పుడు గొప్పగా బ్రతికిన వూళ్లోనే.

ఏనక్షత్రాన ఆయింట్లో ప్రవేశించారోకాని క్రమంగా నాగభూషణం కష్టాలుపాలు కావటం మొదలెట్టాడు. శని చుట్టుకుంది. మొదట్లో చిన్నకుర్రవాడికి కొస్త జ్వరం ఆరంభమైంది. చూసిచూడనట్లు పోనిచ్చారు. మరిరెండు రోజులకు అదే పెద్దదైంది. ఇంకేదో జబ్బులోకి దించింది. మందిప్పించారు. వారంరోజులకి నయమైంది. మొదట వాళ్ళకష్టాలు జ్వరాలతో ఆరంభమైనయ్.

నెలలు తిరక్కముందే భార్య నీళ్లాడింది. మగపిల్లవాడ్ని కన్నది. వారంరోజులు ఆమెకు వంట్లో వుసులుగావుండటం మానేసింది. బాలింత జబ్బు. ఇంట్లో డబ్బులుఅయిపోయినయ్. నాగభూషణం పిచ్చిగా తయారవుతున్నాడు. పిచ్చిపిచ్చి వూహాలు కలుగుతున్నవి. అప్పుకోసం వూరంతా తిరిగాడు. పదిరూపాయలు దొరికినయ్. డాక్టరు గోలపెడుతుంటే, వాడికి వొప్పచెప్పాడు ఆ పదిరూపాయలు.

భార్య జబ్బు తీవ్రరూపం దాల్చింది. ఊళ్ళో డాక్టరు రెండురోజులపాటు చూసి చివరికి నావల్ల కాదన్నాడు. పట్నం డాక్టరు అవసరం అన్నాడు. పట్నం డాక్టర్ని తీసుకురావాలంటే, పుష్కలంగా కాకపోయినా డబ్బు కావాలి. ఇంట్లో గింజలుకూడా ఎక్కువరోజులు వొచ్చేట్టు లేవు.

ఒకరాత్రి భార్య జబ్బు ఎక్కువైంది. కేకలు పెడుతున్నది. పిల్లలేడుస్తున్నారు. నాగభూషణానికి ఏమీ తోచలేదు. అలాగే మంచంమీద ముసుగుపెట్టుకొని పండుకొనివున్నాడు.

పదిహేనురోజుల్లో భార్య కొస్త త్రోవకొచ్చింది. అన్నంతినే స్థితికొచ్చింది. తిరుగుచున్నది.

కాని నాగభూషణం మంచం పట్టాడు.